కథానిక:

# దుర్బలక్షణం

అనువాదం

శ్రీ నేమాని వీరభద్రరావు

"ఒరే రామం యీ వూళ్ళోనే నా ముఖ్యస్నేహితుని అన్నగారు హాస్పటల్లో పనిచేస్తున్నారు ఒకసారి చూసి వద్దాం ఎలాగా యింత దూరం రానే వచ్చాం చూడకుండా వెళితే బాగుండదు అన్నాను"

"సరే పదరా దానికేమిటి నేనూ హాస్పటలు ఎప్పుడూ చూడలేదు అందులోనూ విశాఖపట్నం హాస్పటల్ చాలా బాగుంటుందంటారు" అన్నాడు రామం సరే యిద్దరం మండు టెండలో బయలుదేరి వెళ్ళేం ఆ యిసక తిప్పలు ఎక్కి వెళ్ళేసరికి ముచ్చెమటలూ పోసేయి, "హెడ్‌గుమాస్తా పురుషోత్తంగారు ఎక్కడుంటారండీ" అని ఒకరి నడిగేను

"దేనికి హెడ్ గుమాస్తా" అని నిర్లక్ష్యంగా అన్నాడతడు

"మెడికల్ కాలేజీకండీ" అన్నాను

"అలా స్పష్టంగా ముందే చెప్పకూడదూ ఆ ఎదరగా కనపడుతూన్న బంగళాయే" అని వేలుపెట్టి చూపించేడు తీరా అక్కడికి చేరుకుంటే "యితరులు లోనికి రాకూడదు" అని బల్లమీద వ్రాసుంది ఎలాగరా అని జంకుతూంటే, మా రామం "అలాంటి వ్రాతలు ప్రతీదానికీ వుంటాయి వెళ్ళేవారు వెళుతూనే వుంటారు వచ్చేవారు వస్తూనే వుంటారు" అని లోకరీతి ఏకరువు పెట్టేడు ఆ సమయానికి ఆఫీసుబంట్రోతుని ఏ పనిమీదైనా పంపేరేమో, వాడి గైరుహాజరు మా ప్రవేశానికి ఆటంకం లేకుండా చేసింది పురుషోత్తంగారు పంకా క్రింద కుర్చీలో కూర్చుని, ముందున్న టేబిల్ మీద అట్ట పెట్టుకుని వ్రాసుకుంటున్నారు ప్రక్కని మరొక గుమాస్తా పని చేసుకుంటున్నాడు పురుషోత్తంగారి స్నేహితుడో ఆఫీసు పనిమీద వచ్చినాయనో, ప్రక్కని స్టూలు మీద కూర్చున్నాడు ఎండలో కందిపోయిన ముఖాలతోను, ఒళ్ళంతా చెమటతోనూ వెళ్ళి 'నమస్కారం' అని నేనే అన్నాను

"ఓహో నువ్వా ఎప్పుడు రావడం నువ్వొక్కడవేనా లేక అమ్మ వాళ్ళందరూ వచ్చారా" అని ప్రశ్నల వర్షం ముందు కురిపించి ప్రక్కనున్న బెంచిమీద కూర్చోమన్నారు అమ్మ, వాళ్ళందరూ సింహాచలం వచ్చారనీ అక్కడనుంచి ప్రత్యేకంగా ఆయన్ని చూడ్డానికి వచ్చాననీ చెప్పేను మా రామంని ఎరుకపర్చేను

"యింత కష్టం ఓర్చి రాగలిగేవు యిప్పుడిప్పుడు సరియైన స్నేహం అంటే ఏమిటో అర్థం అవుతూందా" అని మందహాసం చేసి, ఆయన వేసిన బాణం ఎక్కడ నా హృదయానికి తగిలి గాయపడిందో అని అనుకుని ప్రక్కనున్న స్నేహితునితో 'అయ్యా యితడూ మా తమ్ముడూ ఒక్క దగ్గరే చదువుకున్నారు అన్నదమ్ముల్లా వుండేవారు ఆ స్నేహంమీద నన్ను కూడా చూడ్డానికి యింతదూరం ఎండలో ప్రత్యేకంగా వచ్చేడు" అని ఏవేవో ప్రశంసావాక్యాలు పలికి నా మనస్సులోని కలతను తగ్గిద్దామనుకున్నారు "పురుషోత్తంగారూ ఏదో చిన్నతనంలో చేసిన పని యింతవరకూ జ్ఞాపకం వుంచుకుని మీలో దాగిన ద్వేషాన్ని యిప్పుడు వెళ్ళగక్కడం న్యాయమా?" అన్నాను ఎంతో అప్పీలింగ్‌గా "లేదోయ్ నేను మరొక ద్వేషం కడుపులో వుంచుకుని అనలేదు స్నేహంలో వున్న సాధకబాధకాలు యిప్పుడైనా తెలుసుకో గలిగే మనస్తత్వం నీలో కలిగిందని ప్రశంసిస్తున్నాను," అని అంతటితో ఆ సంభాషణ తప్పించి కష్టం, సుఖం అడిగి, నీకేం కావలసినా ఒక వుత్తరం వ్రాస్తే సాధ్యమైనంత సహాయం చేస్తానని మాట యిచ్చేరు యింతలో సముద్రం గాలిచేత పంకా గాలిచేత చెమటలు ఆరి కొంత సుఖం అనిపించింది. 'శలవు' అని పురుషోత్తంగారితో చెప్పి బయలుదేరి వచ్చేశాం

మా రామం మాత్రం మౌనం దాల్చేడు. విషయం గ్రహించి 'ఏరా రామం పురుషోత్తంగారి సంభాషణ నన్ను నీ దృష్టిలో మిత్రద్రోహిగా చేసిందా' అన్నాను నవ్వుతూను "అది కాదురా ఆయన నిన్ను ఎంతో ప్రేమించేవాడనీ, తమ్ముడి తరువాత తమ్మునిలాగ చూసుకునేవాడనీ గొప్పగా చెప్పేవు తీరా చూస్తే గాయం కనపడని కుళ్ళుపోట్లలాంటి మాటలన్నాడు అదే నాకర్థం కావటంలేదు నీవేమంత పాపకార్యం చేసేవేమిటి" అన్నాడు

ఒక్క నిట్టూర్పు విడిచి, చదువుకునే రోజుల్లో ఒక చిన్న సంఘటన జరిగింది దాని మూలంగా పురుషోత్తంగారు నాపై యీర్ష్య వహించారు" అన్నాను

అంత యీర్ష్య వహించడానికి గల కారణం ఏదో శలవిద్దూ దాని మంచిచెడ్డలు నేనూ పరిశీలిస్తాను" అన్నాడు రామం

పురుషోత్తంగారు అప్పట్లో కాకినాడలో పనిచేస్తూ వుండేవారు ఆయన తమ్ముడు శేషశాయీ, నేనూ స్కూలుఫైనలు చదువుతూ వుండేవాళ్ళం యిద్దరం వేరువేరు డివిజన్లలో వుండేవాళ్ళం శేషశాయి డివిజనులో శ్రీమంతులైన కోమట్ల పిల్లలు చదువుకునేవారు ఒకరోజున శేషశాయి మరికొందరు పిల్లలు దూరంగావున్న కెమిష్టరీ లేబరేటరీకి వెళుతున్నారు ఆ జట్టులో నేనూ వెనక నడుస్తున్నాను యింతలో ఒక విద్యార్థి చేతినుండి బంగారపు గొలుసుతో వున్న వాచీ క్రిందపడిపోయింది అందరం కబుర్లు చెప్పుకుంటూ, కేరింతాలు కొడుతున్నాం ఎలా కనపడిందో శేషశాయికి కనపడిందట వాచీ, గొలుసు వెంటనే జేబులో వేసేసేడు లేబరేటరీలో పని ముగియగానే తిరిగి యథాస్థానంలోకి అందరూ వచ్చేసేరు యీలోపునే వాచీ, గొలుసూ పోయిన విద్యార్థి హెడ్‌మాస్టరు గారితో రిపోర్టు చెయ్యడం "ఫలానావారి వాచీ గొలుసూ కాంపౌండులోనే పడిపోయిందని, దొరికినవారు హెడ్‌మాష్టరుగారికి అందచెయ్యవలసినదని తెలియజేస్తూ ఒక సర్క్యులర్ పంపించేరు అది మా క్లాసుకూ వచ్చింది యింతకూ మా కెవరికైనా దొరికితే గదూ! మా శేషశాయి క్లాసుకూ వెళ్ళింది నోటీసు తనకు దొరికిందని యిచ్చేస్తే, దొంగక్రింద జమకడతారేమో అని మాట్లాడక వూరుకున్నానని చెప్పేడు శేషశాయి తరువాత యింతకూ చెప్పవలసిందేమంటే, వాచీ గొలుసూ మా వాడికి హుక్కుభుక్తాలయ్యాయి క్రమంగా గొలుసూ, వాచీ తంటాలుపడి అమ్మించి ఆ సొమ్ము భద్రపరచి శేషశాయి ఖర్చు

చెడుతూ వుండేవాడు వదే పదిసార్లు "నీకింత సొమ్ము ఎలా వస్తూందిరా" అని నే నడిగితే శేషశాయి చెప్పేవాడు కాదు జరిగిన కథంతా నాకు చాలా కాలంవరకూ తెలియదు యిదంతా ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే శేషశాయికి ఏపని చేద్దామన్నా ఆర్థిక పరిస్థితి అడ్డువచ్చేది కాదని చెప్పడానికి అన్నగారూ, యితరులూ ఎప్పుడైనా, ఏ వస్తువైనా, 'నీ కెల్లా వచ్చిందిరా' అంటే ఫలానా వాళ్లంవారబ్బాయి యిచ్చేడని, మరి తిరుగులేకుండా అబద్ధం ఆడేసేవాడు యిలాగే మా శేషశాయి హాయిగా ఖర్చుపెట్టుకుంటూ ఒక విధమైన స్వాతంత్ర్యం అలవర్చుకున్నాడు

శేషశాయికి అన్నగారంటే భయం అలాగని పురుషోత్తంగారు యితనిని ప్రేమగా చూడకపోలేదు ఆఫీసునుంచి యింటికి రాగానే చంటాడు (శేషశాయికి ముద్దుపేరు) యింట్లో లేకపోతే ఆయనకి ముళ్లమీద వున్నట్లే వుండేది నేనూ శేషశాయీ కలిసి రామచంద్రమూర్తిగారని ఒక గురువుగారి దగ్గరకు చదువుకునేందుకు వెళ్లేవాళ్లం మాకన్న రామచంద్రమూర్తిగారు ఎక్కువ చదువలేదుగాని, ఆయనిది పూర్వపు చదువు మూలంగా సమానమైన క్లాసు పిల్లలకు చదువు చెప్పగలిగేవాడు ఒకనాడు మేము ముగ్గురం పందలపాక నూలు మిల్లు చూద్దామని బయలుదేరుదామనుకున్నాం పురుషోత్తంగారి తొందర మనస్సు మాకు తెలుసుకాబట్టి ఆయన అనుమతి పుచ్చుకొని మరీ రమ్మనమని శేషశాయికి ముందుగానే చెప్పేము ఒకసారి యింటికి వెళ్ళివచ్చి 'సరే మా అన్నతో చెప్పివచ్చేను' అని మాదగ్గర బొంకి బయలుదేరేడు

పందలపాక చేరుకుని, మా బావగారు ఆ మిల్లులోనే పనిచేయడంచేత, ఆయన సహాయంతో మిల్లు పనిచేస్తూంటేనే చూశాము తిరిగి కాకినాడ రావడానికి ప్రయాణ సాధనం ఏమీ జతపడిందికాదు అక్కడనుంచి అయిదుమైళ్లు నడిచి ఒక చిన్న రైలుస్టేషను దగ్గరకు వచ్చేం దురదృష్టవశాత్తూ, ఆ రైలు రెండు గంటలు ఆలస్యంగా వస్తుందంటే అక్కడే పడిగాపులుపడుతూ, కూర్చున్నాం వింత విషయాలు చూద్దామన్న అభిలాషలు అందరికీ వుంటాయిగాని, అందుకై ఎన్నిపాట్లు పడాలో అప్పుడు స్వానుభవమైంది నాకు అందులోనూ యించుక అర్భకుణ్ణవుటచేత, మరి తామర కాడలాగ అయిపోయాను నేను ఎప్పుడు యింటికి బయలుదేరి వెళ్లిపోతామా అనిపించింది యింతలో రైలు వచ్చింది ముగ్గురం ఎక్కి కాకినాడ ఏడుగంటలకు చేరుకున్నాం

గురువుగారూ, నేనూ ఎవరింటికి వారు చేరుకున్నాం శేషశాయికి మాత్రం మనస్సులో భయంగావుంది అన్నగారు ఎక్కడ యింటికి వచ్చేరో ఎక్కడి కెళ్లేవని దండిస్తారో అని భయపడుతూ పిల్లిలా యింటికి వెళ్లేడు ఆ దినం పురుషోత్తంగారు యింటికి రోజూకన్న తొందరగా వచ్చి తమ్ముడు యింకా రాలేదని తెలుసుకుని క్రుద్ధుడై వున్నాడు శేషశాయి పిల్లిలా వదినగారి దగ్గరకువెళ్లి, అన్నం తినేసేడు అన్నం తింటూంటేనే వదినగారు చెప్పింది "అన్నయ్య చాలా కోపంగా వున్నా"రని - ఎలాగైతేం, సాహసించి గదిలోకి వెళ్లేడు శేషశాయి "ఎక్కడికి వెళ్లేవురా" అని సింహగర్జన వినపడింది తప్పించుకోడానికి వీల్లేని పరిస్థితుల్లో, సింహం ముందున్న లేడిలా నిలుచున్నాడు శేషశాయి జవాబు చెప్పలేదు "చెప్పవేంరా?" అని తిరిగి వినపడడమేమిటి, అన్నగారిచే అర్ధచంద్ర ప్రయోగం వీధులోకి చేయించుకోడం ఏవిఁటి, రెండూ ఒక్కసారి జరిగేయి

పదహారేళ్లొచ్చి, అంతో యింతో స్కూలుఫైనలు చదువుతూ, యిదివరలే ఆర్థిక స్వాతంత్ర్యంలో విహరిస్తూన్న కుర్రవాడికి పౌరుషం రాని తేవాలా "అలాగే చొక్కా లేకుండానే, నేరుగా మా యింటికి వచ్చేడు వాడు వచ్చేసరికి నేను అన్నంతిని మంచంమీద పడుకున్నాను ఒక మోస్తరుగా తెలివిలేదు శరీరం స్వాధీనంలో లేదు 'ఏరా యిప్పుడొచ్చావ్?', అని మాత్రం అని వాడి వాలకం చూసి నిలుచున్నాను 'ఏమీ లేదురా నీచొక్కా కావాలి,' అని అడుగుతూండగానే, చిలక్కొయ్యను తగిలించిన నా చొక్కా వాడికంటను పడింది వెంటనే తొడుక్కొని వీధులోకి నడిచేడు విషయం గ్రహించడానికి ఎంతో కాలం పట్టలేదు నాకు శరీరం వశంలో లేకపోయినా, వాడి వెంట పరుగెత్తేను నేను వాడికన్న పెద్దవాణ్ణి కాకపోయినా "అన్నగారి కోపం తాటాకుమంటలాంటిదని, అనేవారు అతను గాక మరెవ్వరనీ, యిదివరలో యిలాగ ఎన్నిసార్లు జరగలేదనీ, ఏవో చెప్తూ వాడి వెంట గబగబా నడుస్తున్నాను వాడు, నా యిన్ని వుపదేశాలకీ ఒకటే మాట "పోరా నువ్వు, నేను యింక రాను,' అంటున్నాడు అలాగ ఒకమైలుదూరం వెళ్లేను నా సంగతి వాడికి తెలుసుండి 'యింటికి పోరా' అని గదుముతున్నాడు ఏ దుర్బలక్షణానికి నేను లొంగిపోయానో గాని వాడిని వదలి యింటిదారి పట్టేను ఒక అరమైలుదూరం వచ్చేనో లేదో 'ఛీ, వాణ్ణి వదలిపెట్టి రావడం ఏమిటి, నా క్రమశే ఆలోచిస్తే వాడు ఏ కాల్వలోనైనా పడితే దిక్కెవ్వరు?" అనిపించి తిరిగి ముందుకు సాగేను యీసారి యిద్దరిదీ చెరో త్రోవ అయిపోయింది వ్యతిరేక దిక్కుల వంబడి పోతూంటే మేమిద్దరం ఎలా కలుసుకుంటాం! ప్రాణం విసిగి యింటికి వచ్చేసేను

ఈలోపుగా పురుషోత్తంగారికి కోపం చల్లారి ఎక్కడికిపోయాడో తమ్ముడు అని బజారుకు బయలుదేరి ఒకరిద్దరిని అడిగి అలాగ వుప్పుటేరువైపు వెళుతున్నాడని తెలుసుకున్నారు ఆయన మెదడులో రైళ్లు పరుగులెత్తాయి యుక్తాయుక్తం నశించింది వెంటనే పోలీసుస్టేషనుకు వెళ్లి వారి సహాయం అపేక్షించేరు తాను పనిచేస్తూన్న హాస్పటల్లో స్నేహితులైన డాక్టర్లకు ఫోను చేశారు అందరూవచ్చి వెతకడం ప్రారంభించేరు ఆ చీకట్లో ఎవరిని అడుగుతారు? ఆఖరికి గోదావరి కాల్వవైపు వెళ్లేరు మనవాళ్ళందరూ, దారిప్రక్కన ఒక గుడిశవుంటే దానిదగ్గరకు వెళ్లి లోపలకి లైటు పోకస్ చేసేరు అందులో యిద్దరు సాధువులున్నారు 'ఎవరు బాబూ' అన్నారు 'ఏమయ్యా యిక్కడికిగాని పదహారేళ్ల కుర్రవాడు, పొడుగ్గా చామనచాయగా వున్నవాడు వచ్చేడా' అని అడిగేరు 'బాబూ అంతా ఒకగంట అయింది మీరు ఆనవాళ్లు చెప్పినటువంటి బాలుడే వచ్చేడు దీని అవతల గుడిసెలో పడుకున్నాడు ఏమన్నా దొంగిలించాడా?' అని అడిగేరు పురుషోత్తంగారిని యీ ప్రశ్న నలుగురిలోనూ కించపరిచింది 'ఎంతవరకూ దిగజారేడు తమ్ముడు' అని నిట్టూర్చేడాయన 'లేదు యింట్లో కోపగించి యిలా వచ్చేడు' అని రెండవ గుడిశదగ్గరకు వచ్చి నిద్రపోతూన్న శేషశాయిని లేపి తీసుకువచ్చారు దొంగలాగ శేషశాయి ముందు నడుస్తూంటే

(30-వ పేజీ చూడండి)

గనోక్యూర్
అన్నిసెగలకు గంటలలో గుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.

మయంలో దుఃఖం దిగమింగుతూ, కళ్ళు లేని పసికందును వేయికండ్లతో సంరక్షించుతూ అరచేతుల్లో పెట్టుకొని పెంచింది. ఏమి లాభము? ఎన్ని యమయాతనలు బడి పెంచిందో కన్నతల్లికే తెలియాలి తలుచుకుంటే కడుపు తరుక్కుపోతుంది వాడెప్పుడూ ఒకరిని యాచించి యెరుగడు, రోజూ పొద్దుట, మాపట మా మిల్లువద్దకు తప్పకుండా వచ్చేవాడు కమ్మగా నాదేశం మాలపిల్ల, షాహుకారు, ద్రోహి, పడోసి, డాక్టరుకోట్నీస్, ధర్తీకిలాల్, మొదలగు మంచి మంచి సినిమాపాటలు మైమరచేటట్లూ అమరగానం చేసేవాడు వాడి పాటలు విని కూలిజనం ఒళ్ళుమరచి నోరు తెరుచుకొని చెవులు రిక్కబెట్టుకొని వినేవాళ్లు పాడినంత సేపూ ఒక్క అడుగైనా కదిలేవాళ్లు కాదు హాయిగా పాట విని అణా యిచ్చి పుస్తకం కొనుక్కునేవారు తరువాత యింటవద్ద ఎవరిచేతనన్నా చెప్పించుకొని అట్లాగే పాడుకుందామనే ఉబలాటంతో ఆ వచ్చిన డబ్బుతో పొట్టనింపుకొనేవాడు

ఎవరన్నా బుల్లాడా! ఈ అణా తీసికోమంటే ఉహూఁ అని చెయ్యి వెనక్కు లాగేవాడు అమ్మిన పుస్తకానికి కాణీ వంతున పుస్తకాలాయన యిచ్చే డబ్బుతో, కమ్మని పాటలు పాడుతూ అందరికీ హాయింగొలుపుతూ, పొట్టపోసుకుంటున్నాడు రెక్కలు విరిచి పొద్దస్తమానం చాకిరి చేసే వారికి విశ్రాంతి, వినోదం తప్పక కావాలి. పనిచేసిన జనం సినిమాకెళ్ళుతారు సినిమా చూచినంత కాలం దినదిన గండాలు మరచిపోతారు ఆ కాసేపూ ఆకలీ బతుకూ బాధ మైమరచిపోతారు అందుకనే ఎట్లాగన్నా సందుచేసికొని సాయంత్రానికల్లా సినిమాకు తయారవుతారు తిండికితిమ్మరాజులు, పనికి పోతురాజులు కారుల్లో సంబరాలు పడుతూ కులుకుతూ దారిన పోయే సన్నకారు మంటిజీవాల మొగాన దుమ్ముకొడుతూ మిడిసిపాటుగా కిందా మీదా గానక రయ్యన బొయ్యమంటూ కార్లు నడుపుక పోతుంటారు ఏమీ ఊసుబోక సినిమాకెళ్ళి ఆపసోపాలతో పట్టుసోపాలమీద చతికిలబడి తిన్నది అరగక తెగ దొర్లుతారు వాళ్ళకెట్లా యిట్లా సాగిపోతుందనేదే మనమెరిగి ఎరగని చిత్రం

ఆనాడు ఉన్నవాళ్లకు దీపావళి, లేనివాళ్ళకు అమావాస్య గడియారం ఆరుగొట్టింది చిమ్మ చీకటిని నరికేసి బాణాసంచాతో మందుగుండు సామానుతో దిక్కులు పిక్కటిల్లేటట్లు చేసి వెలుతురుసంబరంలో ఎవరి తాహతుకొద్ది వారు జల్సా చేయబోతున్నారు దినమంతా కూటికోసం చెట్టనక పుట్టనక తిరిగిన పక్షులు గూళ్లు చేరుకుంటున్నవి. తెచ్చిన తిండి కిచకిచలాడే చిన్నపిట్టల నోళ్లలో పెట్టుతున్నవి కూలీల గూడెం జనంతో కిటకిట లాడుతున్నది పొయిలో పిల్లులు లేస్తున్నవి. పొగ రాజుతున్నది కుర్రకారు అసరసందెవేళ పండుగసంబరముతో కూనిరాగాలు తీస్తున్నారు క్రొత్త సినిమాపాటలు విని నేర్చుకొని అచ్చంగా అలాగే ఆలాపన చేయటానికి రోజూటిలాగే గుడ్డి పిల్లాడు రోడ్డు కొక ప్రక్కతొలగి వొదిగికుంటూ మెల్లగా పోతున్నాడు కనికరము గల సాములు దారి చెప్పుతూ సాయపడుతున్నారు క్రొత్తగా షాహుకారైన ఒక ఆయన పండుగ సంబరములో కళ్లున్నా కానక పైలాపచ్చీసుగా వొళ్లూపై తెలియక పనిపాట లేక బాగా గుడ్లెళ్లుకొచ్చేటట్లు తిని కైపెక్కి క్రొత్తగా కొన్నకారు నడుపుకొని పోతున్నాడు డాబుగా సింగారించుకొని తాగి తందనాలాడటానికి ఏదో కొంపలు అంటుకొన్నట్లు బలేవేగంగా నడిరోడ్డుమీద జోరుగా పోతున్నాడు ఎదురుగా వచ్చే కారులోనున్న మోతుబరికూడ విలాసంకోసం బహు వడిగా కారునడుపుతున్నాడు ఒకరినొకరు తప్పుకొన్నారు ఆ తప్పుకోవడంలో ఒక కారు మరీ రోడ్డుదరికి వచ్చి పాపమా అమాయకబాలుడిని పొట్టను బెట్టుకుంది దెబ్బ మోపుగా తగిలింది ఎదురురొమ్ముమీదుగా పోయింది పాపిష్టి కారు నజ్జునజ్జు అయ్యాడు కారాయన ఆపితే ప్రాణం మీదికే మొస్తుందోనని ఆపకుండా తోలుకుపోయాడు బస్తీజనం గుంపులు గుంపులుగా మూగారు కేకలు బొబ్బలు పెట్టారు గడిబిడలో ఒక్కరూ కారు నెంబరు గుర్తు చూడలేదు కనికరమైనా లేకుండా చేసిన పాపం చూచీ చూడనట్లు తప్పించుకొని ఉడాయించాడు "నా" అని పట్టించుకునే దెవరుకే చూచినవాళ్లు పాపమని కారు వాడి దురుసుతనానికి దుమ్మెత్తిపోశారు వాడి పాపాన వాడే పోతాడులే ఈ జన్మములో గాకపోతే వచ్చేజన్మలోనైనా అంతకంత అనుభవిస్తాడులే ఆ వెధవ కనబడితే పాడిచేస్తాం నరికేస్తాం, చంపేస్తాం, పాతేస్తామని పళ్లు పటపటా కొరుకుతూ బింకాలు పలికారు

పట్టరాని కోపంతో, కడకు ఎవరి దారిన వారు పలాయనం చిత్తగించారు గూడెం నలుమూలలా యీవార్త పాక్కింది గుండె బరువుతో ఎక్కడివాళ్ళక్కడ నిలబడిపోయారు క్షణమాగి నెత్తీ నోరు కొట్టుకుంటు, గుండెలు బాదుకుంటు రొమ్ములు గరిసెలు పడేటట్లూ గుడ్డిబాలుడు మరణించిన తావుకు చరచరా ఉరికారు అప్పుడే పోలీసువారు హాజరై శవపంచాయితీ జరిపారు ప్రమాదవశాత్తు కారు క్రిందపడి మరణించాడని తేల్చారు తంతు ముగించారు. చివరికి గతిపట్టిందని ఎక్కి ఎక్కి ఏడుస్తూ చెప్పలేక చెప్పలేక ఆ గుడ్డిగాయకుడి గాన ముగించాడు ★

# దుర్భలక్షణం

(28-వ పేజీ తరువాయి)

వెంట వుద్యోగస్తులందరూ నడిచి శేషశాయిని యింటికి చేర్చేరు పురుషోత్తంగారు శేషశాయిని ఏమీ అనలేదు కాని ఆ కోపం అంతా నా మీదకు త్రిప్పుకున్నారు కాని నన్నూ ఏమీ అనలేరు "స్నేహితుణ్ణి అలాగ వదిలేసేవుగదా, సాహసించి ఏ నూతులోనో ఏ కాల్వలోనో పడి ప్రాణం పోగొట్టుకుంటే ఏమవును? స్నేహం అంటే ఏమిటి? డబ్బు వున్నప్పుడు వాటాకు సిద్ధపడ్డం కాదు కష్టసమయంలోనూ కష్టాన్ని పంచుకోవాలి. అదే స్నేహానికి సరియైన నిదర్శనం" అని ఆయన అనకపోయినా ఆయన ముఖంలో నేను స్పష్టంగా చదవగలిగేవాణ్ణి ఎప్పుడు వెళ్లినా, దాగిన ద్వేషం ఆయన కళ్లల్లో నాకు స్పష్టంగా కనిపించేది ఆయనంటే నాకెంతో భయంగా ఉండేది ఎంత అవుసరంపడినా ఆయనదగ్గరకు వెళ్లేవాణ్ణి కాదు పది, పదిహేను ఏళ్లకు యిప్పుడూ ఆయనదగ్గరకు వెళ్లడం" అన్నాను మారామం పెద్దగా నిట్టూర్చేను

"ఏంరా రామం, కథంతా విని నన్ను నేరస్తునిగానే స్థితపరిచేవా" అన్నాను

"నీవు చెప్పిన పరిస్థితులు చూస్తే కేవలం నేరం నీమీద పడెయ్యటం సమంజసం కాదుగాని, స్నేహానికి పరీక్షసమయం వచ్చినప్పుడు సద్వినియోగం చేసుకోలేకపోయావు సమయానుకూలంగా ప్రవర్తించగలిగేవంటే పురుషోత్తంగారు నీకు బ్రహ్మరథం పట్టేవారు సదవకాశాన్ని జారవిడిచేవు పురుషోత్తంగారిలా దాగిన ద్వేషం, కాపురముందంటే ఆశ్చర్యం లేదూ" అన్నాడు

"నా నిర్దోషత్వం ఎంతమాత్రం నిరూపించుకోడానికి అవకాశం లేకపోయింది" ★